




# కొంటె ప్రశ్నలడిగేవారిపై పన్నీరు 'ఫన్'నీరు

❖ భూమి పంపకాల కుంభకోణం, నిధుల కుంభకోణం, బ్యాంకుల కుంభకోణం..అంటుంటారు కదా. అసలు కుంభకోణం అంటే ఏమిటండీ?

'కుంభం' నింపుకునే కోణం

❖ గూడుపుఠాణీ అంటే ఏమిటో మీ భాషలో వివరించండి..

ఇందిరమ్మ 'గూడు' (ఇళ్ళ) పథకం వచ్చాకనే అర్థమయ్యేది...!

❖ మీరు వాణిజ్యశాఖామంత్రి ఐతే ఏయే పదార్థాలమీద ప్యూరె గుర్తుకి రికమెండ్ చేస్తారు?

నాకు తప్ప ఇతరులకు లాభం వచ్చే అన్నింటిమీదా..

❖ చిరు- చిరుతా పోటీ పడగలవా?

తప్పుని సరిగా..'సంపాదించడం' లో..

❖ 'గ్రేటాధి గ్రేటుడా' లాంటి పదాలు సృష్టించే కొంతమంది తెలుగు సినిమా గీత రచయితలకి మావూళ్ళో తెలుగు టీచర్లతో సన్మానం చేయించాలని ఉంది . పర్యవసానం ఎలా ఉంటుందంటారు?

మీ ఊళ్ళో చింత బరికెలు లేకుండా చూసుకోండి..

❖ శ్రీనాథుడు ఈ కాలపు తెలుగు సినిమా హీరోయిన్లని చూస్తే ఏమనేవాడు?

'పిజ్జ బర్గర్లెపుడు, పిలిచిన వచ్చును, బట్టలసలు లేవు, భామకిపుడు' లాంటి 'చాటు' పద్యాలని బహిరంగంగా చెబుతాడు

❖ సినిమా నిర్మాణంలో  అతి తక్కువ బడ్జెట్ దేనికి కేటాయిస్తారో చెప్పగలరా?

హీరోయిన్ దుస్తులకి

❖ ‘చందమామ రావె..జాబిల్లి రావె..” అంటారు. చందమామ అన్నా, జాబిల్లి అన్నా ఒకటే అర్థం కదా..మరి రెండుసార్లు వేర్వేరుగా పిలవడం ఎందుకో..?

ఏ ‘పేరున‘ నను దయజూచెదవో నని..!

❖ మీరుకాలేజీలో చదివే  రోజుల్లో ఎన్ని ప్రేమలేఖలు రాసి ఉంటారు? ఎన్నింటికి జవాబు వొచ్చింది?

అన్నీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే నే..!

❖ మామూలుగా ఐతే అవధానంలో పాల్గొనే వాళ్ళని పృచ్ఛకులు అంటారు..హాస్యావధానంలో పాల్గొనే వాళ్ళకి ప్రత్యేకమైన పేరేమైనా ఉందా?

గిట్టని వాళ్ళు ‘పిచ్చకులు‘ అనొచ్చు..

❖ హాస్యావధాన పీఠం నెలకొలిపే ఆలోచనేమైనా ఉందా?

పీట ముడి వేసే సమయమొస్తే ఆలోచిస్తాను..

❖ మళ్ళీ కన్యాశుల్కం రోజులు వస్తే మన సమాజం ఎలా  ఉంటుందో ఊహించగలరా?

పెళ్ళంటే ముసలాడికి కూడా చచ్చేటంత ఉత్సాహం వస్తుంది.

❖ రామసేతు గురించిన రాజకీయ రగడ పై మీ అభిప్రాయం..!?

ఇంతకు ముందు ‘రామ‘ అంటేనే బూతు మాటయ్యేది...ఇప్పుడు ‘సేతు‘ అన్నా బూతు మాట అయ్యేట్లుంది..

❖ **హత్యకీ ఆత్మహత్యకీ నిర్వచనాలు మారుతున్నాయంటారా?**

నాలుగు గోడల మధ్య జరిగితే అలానే మారుతుంది..!

❖ **ఆ భోళా శంకరుడు సాయంసంధ్యలో తాండవం చేస్తుంటాడట ..మరీ ఈ హాస్య శంకరుడు సాయం సంధ్యలో ఏమి చేస్తుంటాడో..?**

ఏమైనా చేస్తాను కానీ అంతా 'మందే' అనిమాత్రం అనుకోను..!

---

చిలిపి ప్రశ్నలకి హాస్యబ్రహ్మ, హాస్యావధాని శంకరనారాయణగారి నుంచీ కొంటె సమాధానాలు తెలుసుకోవాలని ఉందా!? ఇంకా ఆలశ్యమెందుకు.. మీ చిలిపి ప్రశ్నల్ని **editor@koumudi.net** కి వెంటనే పంపించండి..!!